## సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పరిశీలన



బిజ్వారం పోలింగ్ కేంద్రం వద్ద ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎన్నికల పరిశీలకులు

ఊట్కూర్, నవంబర్ 20: మండలంలోని బిజ్వారం, పులిమామిడి గ్రామాల్లో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను సోమవారం జిల్లా ఎన్నికల జనరల్ అబ్జర్వర్ బీపీ చౌహాన్, పోలీస్ అబ్జర్వర్, డీఐజీ ధ్రువ్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు ఆయా పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు కల్పించనున్న ఏర్పాట్లను పరిశీలించి ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా తీసుకోవాల్సిన జాగ్రత్తలను అధికారులకు వివరించారు. ప్రతి ఒక్కరూ స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవాలని ఓటర్లకు సూచించారు. కార్యక్రమంలో ఎస్సై గోకరి, రెవెన్యూ, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకున్న సిబ్బంది

- అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్



పోస్టల్ బ్యాలెట్ ను వినియోగించుకుంటున్న ఎన్నికల సిబ్బంది

మక్తల్‌టౌన్, నవంబర్ 20: ఎన్నికల విధుల్లో ఉన్న పోలీసు సిబ్బంది పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకునేందుకు అవకాశం కల్పించినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్ తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మక్తల్ నియోజకవర్గంలో విధులు నిర్వహిస్తున్న 37 మంది పోలీస్ సిబ్బంది, ఆర్టీసీలో 13 మందికి గాను, 9 మంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఎస్పీ కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రంలో కలెక్టర్ శ్రీహర్ష పర్యవేక్షణలో ఓటు హక్కు వినియోగించుకున్నారని తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, డీఆర్డీవో రాంచందర్, డీఎస్పీ వెంకటేశ్వర్‌రావు, ఫిషరిష్ ఏడీ రాణాప్రతాప్, తాసీల్దార్ సువర్ణారాజ్, ఎన్నికల సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు

ఊట్కూర్, నవంబర్ 20: అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు అధికారులు అన్ని చర్యలు తీసుకుంటున్నారు. మండలంలో మొత్తం 51 పోలింగ్ బూత్‌లలో ఈ నెల 30న ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకునేందుకు సకల ఏర్పాట్లు చేస్తున్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద వృద్ధులు, దివ్యాంగులు ఓటు హక్కు వినియోగించుకునేందుకు మండలానికి 26 వీల్ చైర్‌లు మంజూరయ్యాయి. సోమవారం తాసీల్దార్ కార్యాలయం వీల్ చైర్లు రాగా తాసీల్దార్ శివశ్రీనివాసులు వాటిని మం డలంలోని పోలింగ్ కేంద్రాలకు పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో డీటీ సురేశ్, ఎంఆర్ఐ శ్రావణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిలో భాగస్వాములు కావాలనే..

- ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి
- బీఆర్ఎస్‌లో చేరిన వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు



ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన కర్ని గ్రామానికి చెందిన వివిధ పార్టీ నాయకులు

మక్తల్‌టౌన్, నవంబర్ 20: రాష్ట్రంలో సీఎం కేసీఆర్ చేపట్టిన అభివృద్ధికి తోడ్పాటునందించాలనే వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. సోమవారం మక్తల్ మండలం కర్ని గ్రామంలో వివిధ పార్టీలకు చెందిన 60 మంది కార్యకర్తలు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈసందర్భంగా వారికి గులాబి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదోడి అభివృద్ధికి గులాబి జెండానే అండగా నిలుస్తుందని భావించిన ఇతర పార్టీలకు చెందిన కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరడం సంతోషంగా ఉందన్నారు. బీఆర్ఎస్ విజయంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కారుగుర్తుపై ఓటేసి భారీ మెజార్టీతో మక్తల్ గడ్డపై గులాబీ జెండా ఎగురేద్దామని కార్యకర్తలకు సూ చించారు. కార్యక్రమంలో సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు ప్రతాప్‌రెడ్డి, సర్పంచ్ నారాయన్‌రెడ్డి, అక్రం, కర్ని మాజీ సర్పంచ్ నారాయణ్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు గుం టెప్ప, హరిజన్ బాలప్ప, బసంత్‌గౌడ్, సత్యనారాయణ గౌడ్ తదితరులు ఉన్నారు.



ఊట్కూర్: ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చిట్టెం

### కుల రాజకీయాలను పాతి పెడదాం

ఊట్కూర్, నవంబర్ 20: జరగబోయే ఎన్నికల్లో కుల రాజకీయాలను పాతర వేసేందుకు ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలని ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలో సర్పంచ్ సూర్యప్రకాశ్ రెడ్డి ఇంట్లో ఏర్పాటు చేసిన పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని కోరారు. తన చావైనా, రేవైనా మక్తల్ నియోజకవర్గ ప్రజలతోనే ఉంటుందని తెలిపారు. ఎన్నికల ఇన్చార్జి ఆంజనేయ గౌడ్ మాట్లాడుతూ పదేండ్లలో జరిగిన అభివృద్ధిని కార్యకర్తలు గడప గడపకు వివరించి ఓట్లు అభ్యర్థించాలని సూచించారు. మండలంలోని తిప్రాస్‌పల్లి, బాపురం గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యేకు ప్రజలు ఘన స్వాగతం పలికారు. అవుసులోని పల్లికి చెందిన కాంగ్రెస్ , బీజేపీకి చెందిన కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ అశోక్ కుమార్‌గౌడ్, సర్పంచులు సూర్య ప్రకాశ్ రెడ్డి, సుమంగళ, మాజీ జెడ్పీటీసీ అరవింద్‌కుమార్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు లక్ష్మిరెడ్డి, సీనియర్ నాయకులు విజయసింహారెడ్డి, శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌కు ఓటేస్తే కష్టాలు తప్పవు

- ఎమ్మెల్యే చిట్టెం తనయుడు చాణక్యరెడ్డి



మహిళలతో కలిసి బొడ్డెమ్మ ఆడుతున్న చిట్టెం చాణక్యరెడ్డి

నర్వ నవంబర్ 20: కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మి ఆ పార్టీకి ఓటేస్తే కష్టాలు కొని తెచ్చుకున్నట్లేనని ఎమ్మెల్యే చిట్టెం రాంమ్మోహన్‌రెడ్డి తనయుడు చిట్టెం చాణక్య రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని కుమార్ లింగంపల్లి గ్రామంలో ఆయన స్థానిక నాయకులతో కలిసి కారు గుర్తుకు ఓటేయాలంటూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కారు గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డిని భారీ మెజెర్టీతో గెలిసించి సంక్షేమ పథకాలు కొనసాగే విధంగా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ జయరాములు, జెడ్పీటీసీ జ్యోతి కిరణ్ ప్రకాశ్‌రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహేశ్వర్‌రెడ్డి, నాయకులు అరవింద్‌రెడ్డి, విజయ్‌కుమార్, శివ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

### మక్తల్ మండలంలో..

మక్తల్ టౌన్ నవంబర్ 20: మండలం చిట్యాల గ్రామంలో సోమవారం గ్రామ బీఆర్ఎస్ కార్యకర్తలతో కలిసి చిట్టెం చాణక్యరెడ్డి ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి మక్తల్ అభివృద్ధి ప్రదాత చిట్టెం రామ్మోహన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మారుతి గౌడ్, నాయకులు ఉమాశంకర్ గౌడ్, నర్సప్ప, కురుమన్న, అంజప్ప, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గడపగడపకూ వివరించాలి

- స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ ఆంజనేయగౌడ్

నర్వ, నవంబర్ 20: ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, మ్యానిఫెసస్టోను గడపగడపకు వివరించాలని రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్, మక్తల్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎన్నికల ఇన్‌చార్జి ఆంజనేయ గౌడ్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు సూచించారు. సోమవారం మండలంలోని జంగం రెడ్డిపల్లి, పాతర్‌చేడ్, రాయికోడ్, ఉందెకోడ్, రాజుపల్లి, పెద్దకడ్మూర్ గ్రామాల్లో పర్యాటించి నాయకులు,కార్యకర్తలకు పలు అంశలపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మక్తల్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చిట్టెం రాంమ్మోహన్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వం ఇప్పటీ వరకు చేపట్టిన సంక్షేమ పథకాల గురించి పూర్తిగా వివరిస్తూనే నూతనంగా మన పార్టీ మ్యానిఫెస్టోనిను గడప గడపకు తెలియజేయాలని అన్నారు.అధే విధంగా ఈ నెల 23న మక్తల్ పట్టణంలో నిర్వహించే మంత్రి కేటీఆర్ రోడ్ షో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు.అనంతరం ఆయా గ్రామాల్లో ఎన్నికల సరళిపై నాయకులు,కార్యకర్తలతో సమీక్షించారు. కార్యక్రమంలో ఎంపీపీ జయరాములు, జెడ్పీటీసీ జ్యోతి కిరణ్ ప్రకాశ్‌రెడ్డి, విండో అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షుడు లక్ష్మన్,నాయకులు మహేశ్వర్‌రెడ్డి,వెంకట్‌రెడ్డి,విష్ణువర్ధన్ రెడ్డి,హన్మంత్‌రెడ్డి,విజయ్‌కుమార్,ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఆంజనేయ గౌడ్

## అభివృద్ధిని చూసి ఓటెయ్యండి

- బీఆర్ఎస్ నాయకుల ముమ్మర ప్రచారం

ఊట్కూర్, నవంబర్ 20: మండలకేంద్రంతో పాటు మల్లేపల్లి, కొల్లూరు, ఎడవెల్లి, పులిమామిడి, కొత్తపల్లి, పాతపల్లి, తిమ్మారెడ్డిపల్లి తండాలో సోమవారం బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో పదేండ్ల కాలంలో ఎమ్మె ల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి చేసిన అభివృద్ధిని చూసి కారుగుర్తుకు ఓటేయాలని కోరారు. ఎమ్మెల్యేగా చిట్టెం రామ్మోహన్‌రెడ్డి, సీఎంగా కేసీఆర్‌ను మూడో సారి కేసీఆర్‌ను గెలిపించుకుంటేనే సంక్షేమ పథకాలు కొనసాగుతాయన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ సూర్యప్రకాశ్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ అరవింద్‌కుమార్, లక్ష్మారెడ్డి, నర్సింహారాజ్‌గౌడ్, మోహన్‌రెడ్డి, వెంకటేశ్‌గౌడ్, మహేశ్ రెడ్డి, శివారెడ్డి, శివానాయక్, శ్రీనివాసులు, రాజేందర్‌గౌడ్, రమేశ్ ఒబేదుర్ రహిమాన్, జమీర్, నాసీర్‌ఖాన్ పాల్గొన్నారు.

### కృష్ణలో..

కృష్ణ, నవంబర్ 20 : మండలలోని మురహరిదొడ్డి గ్రామంలోసర్పంచ్ దేవేంద్రప్ప ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు సోమవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో అమలవుతున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ప్రతి ఇంటికి వెళ్లి సంక్షమ పథకాలు అందుతున్నాయని అడిగి ప్రజలను బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డిని మూడో సారి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### మక్తల్ పట్టణంలో..

మక్తల్‌టౌన్, నవంబర్20: పట్టణంలోని అన్ని వార్డుల్లో బీఆర్ఎస్ నాయకులు గడప గడపకు తిరుగుతూ కారుగుర్తుపై ఓటేసి ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డికి భారీ మెజార్టీతో విజయాన్ని అందించాలని అభ్యర్థించారు. ఈసందర్భంగా కౌన్సిలర్లు శ్వేతారెడ్డి, ఇర్ఫానా సుల్తానా, రాములు, మొగులప్ప మాట్లాడుతూ సంక్షేమ పథకాలు అందిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డిని ఈ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించి మక్తల్ మున్సిపాలిటీ అభివృద్ధికోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని సూచించారు. మేజర్ గ్రామపంచాయతీగా ఉన్నమక్తల్‌ను మున్సిపాలిటీగా ఏర్పాటు చేసి ప్రభుత్వం నుంచి మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.15 కోట్లు తీసుకువచ్చి సీసీరోడ్లు, డ్రైనేజీ నిర్మాణాల చేపట్టారన్నారు. ప్రతి ఒక్కరు కారు గుర్తుపై ఓటేసి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపిద్దామని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.